# గుడ్ లక్

ట్రెయిను, స్టేషను యార్డులోనికి రాగానే కూతపెట్టి స్టీము విడచిపెట్టింది 'హోరే సత్తిగా! నువ్వా మూల కిటికీ కాయ్! రారా సూరిగా! నీవూ, బుచ్చి – ఆ మధ్య కిటికీలు; నేనీఫుట్ బోర్డు, ఒక్క పురుగునీ రానియ్యొద్దు–కంపార్టుమెంటులోనికి. బహుపరాక్!' కమాండ్ చేశాడు రంగ ముశలవులకు ఇళ్లకు పోతున్న కుర్రాళ్ల నాయకుడు–

రంగడి ఆజ్ఞల్ని మిలటరీ ఆతృతతో వినమ్రతతో వారంతా శిరసావహించారు.

'ఓ మై గాడ్! ప్లాట్‌ఫారమ్మీద ఎంత జనంరా బాబు ఎంత జనం!... ప్రజలు కిటకిట లాడుతున్నారా! బ్రదర్! ఒరేయ్ మీరంతా జాగ్రత్త. నేను ఇక్కడ వున్నంతవరకూ ఒక్కడు కాదుగదా ఒక్క పురుగైనా లోనికి రాలేదు; నా పేరంటే హాయల్! నా మాటంటే తిరుగులేదు.' అన్నాడు రంగడు పూలరంగడులా.

వాళ్లలోని యౌవ్వనం, ధనం, బలం వాళ్లని ఉత్సాహంతో ఉరకలు వెయ్యించి పరవళ్ళు త్రొక్కిస్తోంది, వాళ్లల్లో మరికొన్ని ప్రత్యేకత లున్నవి. కరటక దమనకులకు మించిన ఆలోచనలూ, గారభాలకు తీసిపోని ఆలాపనలూ, వానరాలను మరపించే చేష్టలూ... ఇవీ వాళ్ళలో మూర్తీభవించిన ముఖ్యమైన సుగుణాలు. ఇక వాళ్లకు వున్న ముఖ్యమైన అవకాశాలు రెండే రెండు. ఒకటి గొంతు–ఫిల్ము సంగీతం అరవడానికీ, అల్లరలు చేయడానికీ, మేతకూ ఉపయోగపడేది ఈ గొంతు కాదు, గొట్టం. రెండోది పొట్ట. ప్రతిస్టేషను అందిచ్చే ప్రతిరుదార్థాన్ని–నిరంతరం విసుపు విరామం లేకుండా అర్రులు చాచుకొని ఆహ్వానించడం దీని నిత్యకృత్యం

ప్లాటుఫారమ్మీద ఇటూ అటూ తిరుగుతున్న ప్రయాణీకులు అప్పైకే, పెద్దాళ్లపైకే లేనిపోని జోక్సువిసురుతూ, విరగబడి నవ్వుతూ, వచ్చీ రానీ ఇంగ్లీషు ముక్కలు అతికి మాట్లాడుతూ–టోపీలూ, రుమాళ్ళూ 'ఊపుతూ' సిగరెట్ల పొగ వూదుతూ... వుంటారా మగరాయళ్లు–

ఎంజిన్ పొట్టనిండా నీళ్ళు నింపుకున్న తరువాత తను పూనిన ఊపుతో బండి కదిలింది. ప్రయాణీకుల హడావుడి, పెనగులాట ఎక్కువయింది. ప్లాటుఫారం మీది రద్దీ ఇంకా తగ్గలేదు. ట్రెయినులో ఒక్కకం పార్టుమెంటు మాత్రం త్రొక్కులాటలు, పోట్లాటలకు దూరంగావుంది. స్టేషను ఆవరణమంతా నిండిన రైలు పొగలో–ప్రయాణీకులు కళ్ళు తెరువలేక, మూయలేక మిణుకు మిణుకు చూపులతో సీట్లకోసం–కాదు, ఏదో ఓలాగు లీలుచిక్కించుకొని రైలు ఎక్కేందుకై సత మత మవుతున్నారు.

కాస్సేపటికి జనం పలుచబడింది, రైలుపెట్టెలు పొట్టలనిండా మనుష్యుల్ని నింపుకున్నవి. రంగడు 'ఓ. కె.' అన్నాడు విజయగర్వముతో.

హఠాత్తుగా వాడిదృష్టి అల్లంత దూరాన ప్లాటుఫారమ్మీద నిలుచొని బాధపడుతున్నట్టు రెండు మానవాకారాలపై పడింది. ప్రయాణపు – ఆటంకానికి నిస్పృహ చెందినా, ఆ స్టేషన్ సథిలిన్ ఏ మంద భాగ్యుడైనా చూచి వచ్చి కాపాడగలడేమో నన్న చిన్న ఆశతో నిలుచున్నారు. ఒకామె ముసిల్ది. వేరొకతె యువతి. చేత వ్రేలాడే ట్రంకు భారంతో వణుకుతోంది ముసిల్ది బెడ్డింగ్, ఫ్లాస్కు సొగసుగా పట్టుకొని



*

సురేష్ మూవీస్ వారి

"బొమ్మలు చెప్పినకథ"లో

సంధ్యారాణి – రాంబాబు.

*

కోలాహలం వైపు చూస్తోంది రెండో ఆమె. మొదటి ఆమె ప్రాణంతో వున్న మానవాశేషం రెండవది దేహపుష్టితో, చక్కదనంతో, లావణ్యానికి తగ్గ ఆకర్షణీయమైన వస్త్రాలంకరణతో నవనవోన్మేషమైన జీవకళతో మిసమిసలాడుతోంది.

ఆపదలో చిక్కుకున్న అబలల్ని చూసి ఉత్తేజితుడయ్యాడు రంగడు. ఫుట్‌బోర్డునుండి చెంగునదూకి టాప్ స్పీడున పరుగెత్తి క్షణంలో వాళ్ళని సమీపించాడు. కంపార్టుమెంట్సులోనున్న తోటి-మిత్రులు హఠాత్సవం ఘటనను-పనికట్టి రంగణ్ణి అనుసరించారు.

'మీరు ట్రెయినులో చోటు దొరక్క బాధపడుతున్నట్టున్నారు. ట్రెయినంతా జనంతో క్రిక్కిరిసిగా వుంది. అయినా, మేమున్న పెట్టెలో కాస్త చోటుంది లెండి. మీరు అభ్యంతరం లేకపోతే...మామ్మగారూ లెండి. మీరుకూడా...' అంటా ట్రెయిను వైపు నడుస్తుండగా బుచ్చిగాడు వెనుకనుండి వస్తూ మౌత్ వాయించాడు.

'ఈ ట్రంకు కాస్త పట్టుకోనివ్వండి మామ్మగారూ!! అంటూ లాక్కున్నాడు సూరిగాడు,

'మీరుపైకి ఎక్కండి వీటిని మీకు అందిస్తాను.' తీసుకున్న బెడ్, ఫ్లాస్కు ఆ యువతికి అందించాడు సత్తిగాడు. అందరూ పెట్టెలోనికి వెళ్లారు. మౌత్ ట్యూన్ చేస్తూనేవున్నాడు బుచ్చి. కోతికి కొబ్బరికాయదొరికినట్టు - అతిధుల సముఖములో తమడాబు దర్పాలు ప్రదర్శించడానికి అంతా ఉబలాట పడుతున్నారు. ప్రయాణం పూర్తిగా ఆగిపోయిందని నిశ్చ

రచన:
శ్రీ టి. బి. కృష్ణమూర్తి

యించుకున్న ఈ అతిధులిరువురూ ఊహించ రానంత సుఖంగా, సురక్షితంగా ప్రయాణం సాగుతున్నందుకు లోలోపల వారికి శతథా ధన్యవాదాలు చెప్పుకున్నారు.

రంగడు సామానుల నన్నిటిని పైని జాగ్రత్తగా సర్ది పెట్టాడు. సత్తిగాడు ఒక రగ్గు తెచ్చి బెర్తుమీద పరిచాడు. అతిధులు వద్దు వద్దంటున్నా బలవంతాన దానిపైని వాళ్లని కూర్చోబెట్టారు. సూరిగాడు-ఆకర్షణీయమైన రంగులలో అర్ధనగ్న తారల చిత్రాలు నిండావున్న చలనచిత్ర పత్రికని ఆ యువతి చేతుల్లోకి గిరవాటు వేశాడు.

ముసిల్ది నిశ్శబ్దంగా కాళ్ళు ముడుచుకొని కూర్చుంది. పరుపు మెత్తగా వుండటం వలన ఆమెకు మరీ హాయి అనిపించింది. యువతి చేతిలోని పుస్తకాన్ని విప్పి బొమ్మల్ని చూస్తోంది; అభ్యాగతులిచ్చిన సత్కారాలని తలచుకుంటూ సంతోషిస్తోంది. ఆమె సంతోషానికి చిహ్నంగా ఆమె ముఖంలో సన్నని నవ్వు తొణికిసలాడింది. అది చూచిన మగరాయుళ్ళ బుర్రలు గిర్రుమన్నవి.

'ఇటువంటి అప్యాయత, కరుణ ప్రపంచంలో ఉంటవని ఎవ్వరూ ఊహించరు సుమండీ!'

మనుమరాలి మాటల్ని అవ్వ అందుకొని వాళ్లతో అంది 'మీ ఋణంతీర్చుకోలేం బాబూ' అని వూరుకుంది.



*

వాహినీవారి

“బంగారు పంజరం” లో

శోభన్ బాబు- వాణిశ్రీ.

*

'దానికేముంది మామ్మగారూ!,

'మీరెవరో, ఏ వూరో, ఎక్కడికి వెళుతున్నారో, ఏమీ తెలియదు. బంధువులా-కారు; స్నేహితులూ-కారు. ఎంతటి అభిమానంతో ఆదుకున్నారు! ఏవిధంగా మిమ్మల్ని అభినందించాలో తెలీదు..., ఆ యువతి కంఠధ్వని చిరుగంటల మ్రోత.

ఆమె మధుర గాత్రానికి కరుణాత్ములు స్పృతి పలికారు. 'డోంట్ మెన్షనిట్ ప్లీజ్-అది మా విద్యుక్త ధర్మం కనుక ఆ ధర్మాన్ని నిర్వర్తించాం, అన్నాడీతడు. 'ఆఫ్టరాల్ ఇది వెరీ సింపిల్ థింగ్. అందులో ఆపదలోవున్న అబలల్ని ఆదుకోడం మానవ ధర్మం. భారతీయుల ధర్మం అదేకదండీ, అన్నాడు వేరొకడు. 'మేమూ ప్రయాణీకులమే చూశారూ. ఒక ఇంగ్లీషు కవి అన్నట్లు మన జీవితమే బహు స్వల్పం. అందుచేత బ్రతికే ఈ కొద్దికాలంలో సత్కార్యాలు చెయ్యాలని సంకల్పంకొద్దీ..., అని ఇంకొక ధర్మాత్ముడు అన్నాడు.

'ఎంత ఉన్నత స్వభావులండీ మీరు.! ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ అన్నదామె.

కేకవేస్తూపోతున్న పెడ్లారుని పిలిచి సింగిల్ స్పెషల్ కాఫీ, ఆర్డరిచ్చాడు రంగడు.

'వొద్దండి, మాకేం వొద్దు. మాకోసం వేఁచెప్పొద్దు. ఆగిపోదామనుకున్న మాకు చోటు యిచ్చి కాపాడారు. మీకు చాల శ్రమపెట్టాం. పైగా ఇదొకటా, ఆమె ముఖం జేవురించింది. ప్రయాణపు పక్షుల గుండెలు త్వరితముగ స్పందించాయి.

'వేడి కాఫీ ఆనందం, ఆహ్లాదం కలిగిస్తుంది. కాస్త పుచ్చుకోండి.,

అందరూ కాఫీ త్రాగారు. కాదనకుండా ఆమె స్వీకరించినందుకు అంతా తమ సంతోషాన్ని తెలియజేశారు.

ట్రెయిను కూతపెట్టి బయలుదేరింది. సత్తిగాడు ఆపిల్ స్లైసెస్ కొని ముందుగా ఆమెకు అందజేస్తూ 'ఇది మా ప్రత్యేక సాంప్రదాయం సుమండీ - ఫలహారాలూ, పానీయాలు క్రమపద్ధతిలో తీసుకోడం-మాలో ఎవ్వరూ పాటించరు.'

'సరే, మీరు చేసిన గౌరవ, సత్కారాల్లో ఏకొంచమైనా స్వీకరించడానికి మాకు అర్హత లేదు.' క్షమాపణ వేడుకుంటున్నట్టు అన్నదామె.

ఇదు రక్తవాహినులు త్వరితగతిని ప్రవహింపసాగాయి. మళ్ళీ రైలుకూత, రైలు ఆగింది.

'అమ్మాయీ దిగు' అన్నది ముసిల్ది.

దుమ్ము పడిన కళ్ళలాగ పదికళ్ళూ విడిచి వెళ్ళిపోతున్న రెండు మానవాకారాలను చూస్తుండగా రైలు కదిలి పరుగు తీసింది.

కథాంజలిలో వెలువడే కథలన్నీ కేవలము కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రమూ బాధ్యులుకాదు —సంపాదకుడు.



*

శ్రీదేవి కంబైన్స్ వారి

"భలే అబ్బాయిలు"

చిత్రంలో

కృష్ణ, కె. ఆర్. విజయ,

కృష్ణరాజు.

*